తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
3 ఆగస్టు 2025
పేజీలు : 08

# రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ..

# కాలనీ వాసుల అభినందన



## అటు కబ్జాల నుంచి రక్షణ.. ఇటు ప్రమాదాలు కాకుండా చర్యలు

- 2 వేల గజాల ఆంజనేయనగర్ కాలనీ పార్కును కాపాడిన హైడ్రా
- చారిత్రక కింగ్స్‌వే ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కమిషనర్



హైదరాబాద్, ఆగస్టు 02 (జనంసాక్షి) : ఎంతోమంది అధికారులను కలిసాం.. ఎన్నో వినతి పత్రాలు ఇచ్చాం.. లేఔట్ ప్రకారం పక్కాగా పార్కు స్థలమే అయినప్పటికీ కబ్జాల పాలయ్యింది. చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ. 50 లక్షలు నిధులు మంజూరైనా కబ్జా చేసిన వారు అడ్డుకోవడంతో పనులు ఆగిపోయాయి. ఇలా దశాబ్దాలుగా పోరాడుతున్నాం. హైడ్రాను ఆశ్రయించాం. పార్కుకు కబ్జాల చెర నుంచి హైడ్రా విముక్తి కల్పించింది. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పిల్లలు ఆడుకునేందుకు స్థలం చూపింది. హైడ్రాకు ధన్యవాదాలు అని మూసాపేటలోని ఆంజనేయనగర్ కాలనీ నివాసితులు ఆనందం వ్యక్తం చేశారు.
శనివారంపెద్దయెత్తున హైడ్రా కార్యాలయానికి తరలివచ్చి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవడం, సమస్య కు పరిష్కారం చూపడం అభినందనీయమంటూ కొనియాడారు.

**పిల్లల రక్షణ కోసం..**

సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డులోని చారిత్రక కింగ్స్‌వే ప్రభుత్వ పాఠశాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని మీడియాలో వచ్చిన కథనాన్ని దృష్టిలో పెట్టుకుని కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులతో మాట్లాడారు. పైనుంచి పెచ్చులూడి ప్రమాదకరంగా ఉందని నిర్ధారణకు వచ్చారు. ఈ పాఠశాల శిథిలావస్థకి చేరుకుందని ప్రమాదకరంగా భావించి 7 ఏళ్ల క్రితం నోటీసులు ఇచ్చామని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ డీడీ నాయక్, అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పావణి కమిషనర్‌తో చెప్పారు. విద్యాసంవత్సరం వృథాకాకుండా పిల్లలకు ప్రత్యామ్నాయ తరగతులు చూపించాలని ఆ పాఠశాల హెచ్ఎం, ఎంఈవో ప్రశన్న కోరారు. వెనువెంటనే పక్కనే ఉన్న మహబూబ్ స్కూల్ ట్రస్టుతో కమిషనర్ మాట్లాడి కొన్నాళ్లపాటు ఇక్కడ తరగతి గదులు కేటాయించాలని కోరారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్‌కు ట్రస్టు ప్రతినిధులు చెప్పారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్, విద్యాధికారి దృష్టికి కూడా తీసుకెళ్లి వెంటనే పాఠశాల నిర్మాణం జరిగేలా చూస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. వచ్చేవారం సెలవులలో కూల్చివేతలు జరిపేలా చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఆదేశించారు.






# ఘనంగా పట్టాల ప్రదానోత్సవం

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం

**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్ఏయూ) 55వ స్నాతకోత్సవం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా జరిగింది. 2021-2022లో ఉత్తీర్ణులైన 844 మంది యూజీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్, కులపతి జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన పట్టాలు ప్రధానం చేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వార్షిక నివేదిక సమర్పిస్తూ, విశ్వవిద్యాలయం విడుదల చేసిన పంట వంగడాలు జాతీయ స్థాయిలో ఆదరణ పొందుతున్నాయని, బోధన, పరిశోధన, విస్తరణలో బహుముఖ ప్రతిభ చాటుతున్నామని తెలిపారు. దేశ, విదేశీ సంస్థలతో ఒప్పందాలు, అగ్రి హబ్, లాబ్‌ల ఏర్పాటుతో విశ్వవిద్యాలయం అగ్రస్థానానికి చేరుకుంటోందని, ఐసీఏఆర్, గవర్నర్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో అత్యున్నత లక్ష్యాలు సాధిస్తామని జానయ్య పేర్కొన్నారు.
ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, డీఏఆర్ఈ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ మాట్లాడుతూ, ఈ విశ్వవిద్యాలయం నుంచి ఉత్తీర్ణులైన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రైతాంగానికి సేవలందిస్తున్నారని కొనియాడారు. శాస్త్ర విజ్ఞానం, ప్రభుత్వ విధానాలు, రైతుల శ్రమతో దేశం ఆహార ధాన్యాల మిగులు సాధించిందని, తెలంగాణ సహకారంతో వరి ఉత్పత్తిలో భారత్ ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. భూగర్భజల క్షీణత, భూసార క్షయం, పర్యావరణ సమస్యలను అధిగమించి 2047 నాటికి "వికసిత్ భారత్" లక్ష్యం సాధించాలని, స్థానిక పంటలు, తృణధాన్యాలను ప్రోత్సహించాలని, సేంద్రియ వ్యవసాయం, డేటా వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు.
1965లో లాల్ బహదూర్ శాస్త్రి అంకితం చేసిన ఈ విశ్వవిద్యాలయం బహుముఖంగా విస్తరించడం గర్వకారణమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందించారు. సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, ఎస్‌బీఐ ఫౌండేషన్ సహకారంతో ఏరిసా లాబ్ ఏర్పాటును ప్రశంసించారు. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు', 'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, యువత, మహిళల ఉపాధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం కీలకమని, రైతుల సాగును లాభసాటిగా మార్చాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాలు, 20 మంది అత్యుత్తమ విద్యార్థులకు 30 బంగారు పతకాలు అందజేశారు. కంది అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన భార్గవి బీ.టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్)లో 6 బంగారు పతకాలు, వరంగల్ వ్యవసాయ కళాశాలకు చెందిన అర్షియా తబస్యుమ్ బీ.ఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్‌లో 4 బంగారు పతకాలు సాధించారు. రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, పాలక మండలి సభ్యులు, అధికారులు, ఐసీఏఆర్ ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

- రూ.2కోట్ల 47లక్షలతో సీసీ రోడ్ల ,స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి
- ఉప్పల్ డివిజన్‌కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు



**ఉప్పల్ ఆగస్టు 02 (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఉప్పల్ డివిజన్ లోని విజయపురి కాలనీ,సరస్వతి కాలనీ,సెవెన్ హిల్స్ కాలనీ,గణేష్ నగర్,శాంతి నగర్,పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరు గుతున్నాయి.అని వాటిని దృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.1కోటి 82లక్షలు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ఉప్పల్ హిల్స్ కాలనీలో రూ 65 లక్షలు నిధులు మంజూరు చేయించి కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ గారు,న్యూ విజయపురి కాలనీ అధ్యక్షులు లేళ్ల వెంకటేష్,నాగి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, నర్సింహ,ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ ,అక్కు రవి ,టి శ్రీనివాస్ రెడ్డి ,సంతోష్ రెడ్డి . రాజు చారి,మహేందర్ ,టి విజయ్ సింగ్ . ఏం సత్యనారాయణచారి . ఎం సుధాకర్ రెడ్డి ,శ్రీనివాసుచందు ,విమల్,సంజయ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ శ్రేణులు



**మల్కాజిగిరి, ఆగస్టు 2(జనంసాక్షి):** ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణ బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభివృద్ధిని చూసి గౌతమ్ నగర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీ టైం వెంకటేష్, శ్రీనివాస్ కపూర్,సురేష్,మెకానిక్, కుమార్, సాంబతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్ పాల్గొన్నారు.

# తత్వవేత్తలంతా ప్రకృతి నుండి జ్ఞానాన్ని పొందినవారే

- ప్రజాకవి గోరటి వెంకన్న

**తాండూరు అగస్టు 2(జనంసాక్షి):** ప్రకృతి మానవుడికి అన్నీ అందిస్తుంది. అన్నీ నేర్పిస్తుంది. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉంది. బుద్ధుడి నుండి జిడ్డు కృష్ణమూర్తి వరకు ఎందరినో తత్వవేత్తలు ప్రకృతి నుండే జ్ఞానాన్ని సంపాదించారని వనజీవి రామయ్య జీవిత చరిత్ర 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రజాకవి గోరటి వెంకన్న పేర్కొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ అధ్యక్షతన శనివారం రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్‌లో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి కవి జయరాజు మాట్లాడుతూ ఇరవై ఏండ్ల కిందటే తాను క్యాన్సర్ నుంచి బయటపడ్డానని, అందుకు కారణం ప్రకృతితో మమేకమై జీవించడమేనని అన్నారు. ప్లాస్టిక్ వాడకానికి దూరంగా జీవించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. సినీ దర్శకులు వేణు ఊడుగుల మాట్లాడుతూ వనజీవి రామయ్య జీవితాన్ని తాను డాక్యుమెంటరీగా తీస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మొలక ప్రతినిధి కవయిత్రి మల్ల కళావేదిక తారా ఆధ్వర్యంలో జిల్లా నరేష్ని ఘనంగా అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, వట ఫౌండేషన్ ఉదయ్ కృష్ణ, తెలంగాణ బుక్ ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్ర మోహన్, పర్యావరణ కార్యకర్త వీరభద్రం, రచయిత నరేష్ జిల్లా, పేర్ల రాము, ఐత విజయ్,వికారాబాద్ జిల్లా తాండూరు కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కేవిఎం వెంకట్, తార కళా రంగా, కోట నిరంజన్ ఝాన్సీ రాణి కాసర్ల మధుసూదన్, వై అచ్యుత్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఆగస్టు 6న రవీంద్రభారతిలో గద్దర్ ద్వితీయ వర్ధంతి



**ఓయూ ఆగస్టు 02 (జనంసాక్షి):** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి వేదికగా ఆగస్టు 6న జరిగే ద్వితీయ వర్ధంతి వేడుకలకు విద్యార్థులు, మేధావులు, నాయకులు తరలిరావాలని గద్దర్ ఫౌండేషన్ ఫౌండర్, కార్యదర్శి సూర్య కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం గద్దరన్న ద్వితీయ వర్ధంతి పోస్టర్‌ను గద్దర్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు.

## ఐసీఎంఏఐ సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్మన్‌గా విజయ్ కిరణ్ అగస్త్య




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాకు చెందిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్మన్‌గా సీఎంఏ విజయ్ కిరణ్ అగస్త్య ఎన్నికయ్యారు. ఈయన 2025 – 26 ఏడాదికి చైర్మన్‌గా విధులు నిర్వహించనున్నారు. డెలాయిట్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా పని చేసిన ఆయన నాలుగేళ్ల క్రితం ఎంట్రపెన్యూర్‌షిప్ రంగంలో ప్రవేశించారు. ప్రస్తుతం కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ పై దృష్టి పెట్టారు. ఎడ్టెక్ స్టార్టప్ 'మెంటార్‌మీ'కు సహ–సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. నూతన కార్యవర్గ సభ్యులుగా హైదరాబాద్‌కు చెందిన ప్రాక్టీసింగ్ కాస్ట్ అకౌంటెంట్ సీఎంఏ మునిశేఖర్ దారపనేని వైస్ చైర్మన్‌గా, చెన్నైకి చెందిన ప్రాక్టీషనర్ సీఎంఏ రాజేష్ సాయి అయ్యర్ కార్యదర్శిగా, హైదరాబాద్‌కు చెందిన ప్రాక్టీషనర్ సీఎంఏ కేవీఎన్ లావణ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు.

సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్‌లో మొదటి సారిగా ఒక తెలుగు మహిళకు ఈ బాధ్యతలు వచ్చాయి. నలుగుగురు కార్యవర్గ సభ్యులలో ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు కావడం తెలంగాణకు గర్వకారణమైన అంశంగా చెప్పవచ్చు. ఇండస్ట్రీ, ప్రాక్టీస్ రంగాల్లో ఎంతో అనుభవం ఉన్న ఈ నూతన బృందం దక్షిణాదిలో సభ్యులు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీని కలిసిన వివిధ బస్తీ వాసులు



**నిజాంపేట్ ఆగస్టు 2 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుంది గల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియో జకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శనివారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు .అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నాయ కులు రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేయిం చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వగ్రామం-వ్యవసాయం సదస్సులో ఇండస్ వ్యాలీ విద్యార్థులు



**కొడంగల్ ,ఆగస్టు 02 (జనంసాక్షి):** ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు కొడంగల్ పరిధిలోని రాములు వ్యవసాయక్షేత్రంలో స్వగ్రామం –వ్యవసాయం అనే సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయదారుడు రాములు, ఉపాధ్యాయ బృందం కలసి విద్యా ర్థులకు వ్యవసాయం అంటే ఏమిటి? వ్యవసాయంలో ఉపయోగించే పనిముట్లు, ఆధునిక వ్యవసాయంలో వచ్చిన మార్పులు, వ్యవసా యం ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయం , పంట పొలాల గురించి వివరిస్తూ, అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ, రైతు దేశానికి వెన్నెముక అని, రైతులు పొలాల్లో కష్టపడి, పంట పండించి ప్రపంచ జీవరాశుల ఆకలి తీరుస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి, గౌరవించడం మన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఐశ్వర్య, స్వాతి, రేణుకాదేవి, భవాని, సంధ్య, లలిత, రాములు, కేశవులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ

## రేషన్ కార్డులు అందజేస్తాం

- నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట,ఆగస్టు 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని చౌదర్పల్లి, బాపల్లితండా తదితర గ్రామాల్లో ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరము జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,బాపల్లి సంతోష్‌నాయక్, పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన

## ఆహారాన్ని అందించాలి

- సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్



**తాండూరు అగస్టు 2(జనంసాక్షి):** ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని అత్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పెద్దేముల్ మండల ఎంఈఓ తోకలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన మంచిగా ఉన్న తరగతి గదులను విద్యార్థుల బోధనకు వినియోగిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించిలాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

# డిజిటల్ సాధనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కార్యక్రమం




**హయత్ నగర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లాక్ష్ ఫౌండేషన్ సహకారంతో ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్ కేసి డిగ్రీ విద్యార్థుల కోసం సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నాయి. కోర్సుల గురించి చైతన్యపరచడానికి, అవగాహన కల్పించడానికి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్స్ యూనిసెఫ్ సర్టిఫైడ్ ఉపయోగించి డిజిటల్ ప్రొడక్టివిటీని ఉపయోగించి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు డిజిటల్ సాధనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఉత్పాదకతను పెంచడానికి యూనిసెఫ్ తో కలిసి అభివృద్ధి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకోవాలని విద్యార్థులను వారు కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ డి.మక్లా, లక్ష్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, ట్రైనర్స్ భవ్య, రవికుమార్ కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. దుర్గా ప్రసాద్, డాక్టర్ విద్యా సాగర్, డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ అవేస్ పాల్గొన్నారు.

# విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు , మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్







**తాండూరు అగస్టు 2(జనంసాక్షి):** విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు , మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో గతంలో ఎన్నికైన హెడ్ గర్ల్స్, హెడ్ బాయ్స్‌ల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్ తో పాటు అసిస్టెంట్ హెడ్ బాయ్, అసిస్టెంట్ హెడ్ గర్ల్, డిసిప్లీన్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, లిటరేచర్ సెక్రటరీ, స్పోర్ట్స్ కెప్టెన్లు, రెడ్, ఎల్లో, బ్లూ, గ్రీన్ హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌తో పాటు సభ్యులు ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జిలు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు , మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నాయకత్వం అంకితభావాలను, మం చి సంకల్పాన్ని నేర్పిస్తాయన్నారు. విద్యార్థులు నాయకత్వ బాధ్యతలను అప్పగి ంచడం వల్ల నైతిక విలువలు పెరుగుతాయని, మంచి మార్గం చూపిస్తా యన్నారు. పాఠశాలలో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌లను అభినందించారు. అదేవిధంగా కొత్తగా ఎన్నికైన హెడ్‌బాయ్, హెడ్ గర్ల్‌లు మాట్లాడుతూ పాఠశాలలో నాయకత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఆకట్టు కున్నారు. దీంతో పాటు ప్రమాణ స్వీకారం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సతీష్, మల్లేపల్లి వెంకటేశం, మల్లేశం, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం

- పెద్దెముల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్



**పెద్దెముల్ ఆగస్టు 02(జనంసాక్షి) :** అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణీరంగా విలుస్తాయని పెద్దెముల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారు. శనివారం పెద్దెముల్ మండలం గోపాల్ పూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి.గ్రామ బీసీ అధ్యక్షుడు రమేష్ చారి, గ్రామ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ఇం.దిరమ్మ కమిటీ సభ్యులు బాలరాజ్ గౌడ్ చేతులమీదుగా నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ పూర్ గ్రామని 65 నూతన రేషన్ వచ్చాఅన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్యకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణీకంగావిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపుదాంతోపాటు బియ్యలు తీసుకోవడంతో పాలు సంక్షేమ పథకాలకు విద్యా, స్కాలర్షిప్, సీఎంఆర్ఎఫ్. ఆరోగ్యశ్రీ వంటి,అనేక పథకాలకు రేషన్ కార్డు ఉపయోగం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గోపాల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రషీద్ పాషా. బోయిని శివకుమార్. జర్నప్ప. కరోబార్ కృష్ణ.రేషన్ కార్డ్ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దొరశెట్టి సత్యమూర్తి



**తాండూరు అగస్టు 2 (జనంసాక్షి):** ఇటీవల బిఎస్పి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం ఆర్బిఓఎల్ సీఈఓ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా దొరశెట్టి సత్యమూర్తి కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈఓ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్త చాటాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బంటువేణు , 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భరత్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ప్రకృతి ప్రసాదించిన మొదటి సూపర్‌ఫుడ్ 'తల్లి పాలు'

- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి గోగినేని
- ఆగస్టు 1 నుంచి 7 వరకు 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'



**హైదరాబాద్ (జనంసాక్షి):** తల్లిపాలు ఆహారం మాత్రమే కాదని, ఇది ఒక పోషకాహారం అని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) వంధ్య త్వ నిపుణులు, లాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ - ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ స్వాతి గోగినేని తెలిపారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు 'బ్రెస్ట్‌ఫీడి ంగ్ వీక్'ను పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శిశువు అవసరాలకు అనుగుణంగా సజీవ మైన పోషక పదార్థాలు కలవన్నారు. ఇందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, యాంటీబాడీలు సమ తుల్యతలో ఉంటాయన్నారు. ఇవి శిశువు ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు సహాయపడతాయన్నారు. 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'ను వరల్డ్ అలయన్స్ ఫర్ బ్రెస్ట్‌ఫీడింగ్ యాక్షన్ నిర్వహిస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ మద్దతు ఇస్తున్నాయని పేర్కొ న్నారు. బ్రెస్ట్‌ఫీడింగ్ వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదని, ఇది ఒక ప్రజారోగ్య కర్తవ్యం కూడా అన్నారు. ప్రసవం తర్వాత మొదటగా ఉత్పత్తి అయ్యే పాలను 'కొలస్ట్రమ్' అంటారన్నా రు. ఇది 'లిక్విడ్ గోల్డ్' అని పిలవబడుతుందన్నారు. ఎందుకంటే, అధికంగా యాంటీబాడీలు, పోషకాలు ఉంటాయని తెలిపారు.

# మట్టి నమూనాలను సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

- భూసార పరీక్ష కేంద్రానికి పంపించే ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది
- మండల వ్యవసాయ అధికారి జి.తులసి



**కొడంగల్ ఆగస్టు 02(జనంసాక్షి):** కొడంగల్ మండలానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 550 సోయల్ హెల్త్ కార్డు లు కేటాయించబడి ఉన్నాయి. 425 - కొడంగల్ క్లస్టర్ , 125 - పర్సాపూర్ క్లస్టర్ ఈ కార్డుల కోసం మట్టి నమూనాలను సేకరించి, రాజేంద్రనగర్‌లో ఉన్న భూసార పరీక్ష కేంద్రానికి పంపించే ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి జి. తులసి అన్నారు.ఈ పరీక్షల కోసం మండలంలోని పర్సాపూర్, కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని కొండరెడ్డిపల్లి, బుల్కాపూర్, ఐనన్ పల్లి ,పాత కొడంగల్ గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన గ్రామాల రైతుల పొలాల నుండి వ్యవసాయ విస్తరణ అధికారులు అధికారులు రాజు రాథోడ్ , అశ్వినీ మట్టి నమూనాలను సేకరించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత ల్యాబ్‌కి పంపిస్తున్నారు.మట్టి నమూనాల పరీక్షల ద్వారా రైతులకు మట్టిలో పోషకాహార స్థాయిలు, పిహెచ్ విలువ, సేంద్రీయ పదార్థాల శాతం వంటి కీలక సమాచారం లభిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా సహజమైన మట్టిసారాన్ని పెంచడం, సరిగ్గా ఎరువులు వినియోగించడం వంటి శాస్త్రీయ వ్యవసాయ చిట్కాలను రైతులు అనుసరించవచ్చు.ఈ నమూనాల ఆధారంగా త్వరలో మట్టి ఆరోగ్య కార్డులు అందించబడతాయి. ఈ కార్డులు రైతులకు వారి భూముల ఆరోగ్యంపై స్పష్టమైన అవగాహన కలిగించడంతో పాటు, భూమి ఉత్పాదకత పెంపు, రసాయన ఎరువుల సమర్థవంతమైన వినియోగం, మరియు వ్యయ తగ్గింపు వంటి ప్రయోజనాలను అందిస్తాయి. కార్యక్రమంలో ఏఈవోలు దేవేందర్, ఐజాక్, పావని పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో దేవాలయాలను అభివృద్ధి చేస్తా

- గుడులతో పాటు, బడులను కూడా బాగు చేస్తాం
- అభివృద్ధి కార్యక్రమాలలో అందరం ఏకం అవుదాం
- హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు అగస్టు 2(జనంసాక్షి):** నియోజక వర్గంలోని ప్రతి దేవాలయాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ సమీపంలో ని ఖాంజపూర్ గుట్టలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించే హిందూ ఉత్సవ కేంద్ర సమితి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నేను మాటలు మాట్లాడను కానీ, పని పక్కా చేయిస్తానన్నారు. అందుకే డిఎంఎఫ్ టి గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేశామన్నారు .నియోజక వర్గంలో అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. తాండూర్ లో ఉన్న ఆలయల అభివృద్ధికి నూతన కమిటీలు వేశామని వెల్లడించారు. భద్రప్ప గుడికి చాలామంది టెంకాయలు కొట్టారు. తప్పా దాసోహం కట్టలేదు. మేము దాసోహం కట్టినాం. జంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం అభివృద్ధి, ఏకాంబరి దేవాలయంకు ప్రత్యేక రోడ్లు వేస్తున్నామన్నారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.గుడులతో పాటు, బడులను కూడా బాగు చేస్తున్నామన్నారు. ఎటిసి సెంటర్ ఏర్పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేశాం. ఎలక్షన్ సమయంలో ఎవరి పార్టీ వారిది. అభివృద్ధిలో, మంచి కార్యక్రమాలలో అందరం ఏకం అవుదామన్నారు..ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులకు ఇచ్చిన పెన్షన్ హామీ అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ డిమాండ్





**చేవెళ్ల, ఆగస్టు 02 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నెత, గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ డిమాండ్ చెశారు. ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ దివ్యాంగుల మహా గర్జనకు సంబంధించిన సన్నాహక సదస్సుకు మద్దతుగా ఎమ్మార్పీఎస్, తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల వెంకటేశ్వర గార్డెన్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోల్ ఇచ్చిన హామీ మేరకు సామాజిక ఫించన్ రూ.4వేలు, దివ్యాంగుల ఫించన్ రూ.6వేలు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధి గ్రస్తులకు రూ.15వేల పెన్షన్ మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజునుండి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నెలకు రూ.15వేలు ఇస్తున్నారని, ఇక్కడ ఎందుకివ్వరని ప్రశ్నించారు. వికలాంగులు. వృద్ధులు, వితంతులకు పెన్షన్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. పేదవారి ఆకలి బాధ తెలిసినవాడిగా వి కాలాంగులు. వృద్ధులు, వితంతుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పెన్షన్ పెంచాలంటూ ప్రశ్నించడంలేదని ఆరోపించారు. తాడో పేడో తేల్చుకోవడం కోసం పోరాటం తప్ప వేరే మార్గం లేదని ఛలో హైదరాబాద్కు పిలుపునిచ్చామన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, బీడీ, నేత, గీత కార్మికులు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుగల్ల ఉపేందర్ మాదిగ, రాష్ట్ర సీనియరానాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వికాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులగడ్డతండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**బొంరాస్ పేట,ఆగస్టు 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని టేకులగడ్డతండాలో శనివారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని,పిల్లల ఎదుగుదలకు అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలో లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలావతి,ఆశ కార్యకర్త ప్రియాంక,చిన్నారుల తల్లిదండ్రులు, బాలింతలు,గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు అరగంటలోపే ముర్రుపాలు తప్పకుండా ఇవ్వాలి

- తల్లిపాలు అమృతంతో సమానం
- అంగన్వాడి సూపర్వైజర్ మంజుల



**బొంరాస్ పేట,ఆగస్టు 2 (జనంసాక్షి):** పుట్టిన అరగంటలోపే ముర్రు పాలు బిడ్డకు తప్పనిసరిగా ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ మంజుల అన్నారు.మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల్లోనూ ఘనంగా నిర్వహిం చారు.ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, తల్లిపాలు అమృతంతో సమానమని తల్లిపాలలో అనేక పోషక విలువలు కలిగి ఉండటం వల్ల ఎంతో బలమైన ఆహారం పిల్లలకు అందుతుందన్నారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్లు సుగుణ,అర్చన, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీహరి,ఉపాధ్యాయురాలు అమూల్య,ఏఎన్ఎం జయమ్మ, అంగన్వాడీ ఆయా,గర్భిణీలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే అంటువ్యాధులను అరికట్టవచ్చు

- బండ్లగూడ జాగీర్ నగలపారక కమిషనర్ శరత్ చంద్ర



**రాజేంద్రనగర్, ఆగస్టు2 (జనంసాక్షి):** పరిసరాల శుభ్రతతోనే అంటూ వ్యాధులను తరిమికొట్ట వచ్చని బండ్లగూడ జాగీర్ నగరపాలక సంస్థ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. వందరోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ లోని మంచన్పల్లి లో తడి చెత్త లపై అవగాహన కల్పిస్తూ తడి చెత్త అనగా కుళ్ళిన కూరగాయలు, ఆహార పదార్థాల వ్యర్థాలను ఆకుపచ్చ డబ్బాలో వేయాలని, అలాగే ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను వస్తువు లను ఆకుపచ్చ డబ్బాలో వేయాలని, అలా కాకుండా తడి పొడి చెత్తను ఒకే డబ్బులో వేయడం వలన కుళ్ళిపోయి దోమలు ఈగలు వ్యాపించి కలరా, మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు బారిన పడే అవకాశం ఉందని తడి, పొడి చెత్త హానికారక చెత్త పై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ యాదయ్య , ఏఈ రాజ్ కుమార్ ,వెంకట్ రెడ్డి , వార్డ్ ఆఫీసర్ వెంకటప్ప బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ

- చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్



**చేవెళ్ల, ఆగస్టు 02 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలను నిర్మించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, మణి గౌడ్, ఎండి అలీ, బంటి, తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- నంది వనపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం



**యాచారం ,ఆగస్టు 02(జనంసాక్షి):** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన బినమోని శ్రీశైలం అనారోగ్య రీత్యా హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, ముదెల్ల వెంకటో రెడ్డి పర్యవేక్షణలో గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముచ్చర్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాజిద్, మాజీ ఉపసర్పంచ్ నర్రే భాషా, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజుకు సన్మానం



**కొడంగల్, ఆగస్టు 02 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన కృష్ణంరాజు ను కొడంగల్ పట్టణ కేంద్రంలో తన నివాసంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఉపాధ్యకుడు జూనియర్ కృష్ణంరాజు , టౌన్ జనరల్ సెక్రెటరీ జి.రాము, గుండ్లకుంట సాయిలు, రమేష్, దస్తప్ప,రాఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో సార్వభౌమత్వం

- అమెరికాలో ట్రంప్ ఇండియాలో మోదీ విరుద్ధమైన ప్రకటనలతో గందరగోళం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- కమ్యూనిస్టులు లేకపోతే దేశానికే కాదు ప్రపంచ భవిష్యత్తు ఉండదని సూచన



**మొయినాబాద్ ఆగస్టు 02 (జనంసాక్షి):** భారత దేశ ఎగుమతులపై అమెరికా 25 సుంకాలను విధించిన నోరు విప్పని మోదీ వహల్లాం ఘటన అనంతరం జరిగిన పరిణామాలతో ఆపరేషన్ సింధూర్కు సిద్ధమైన ఇండియాను యుద్ధం చేయకుండా నిలిపి వేశారని అమెరికాలో ట్రంప్ ప్రకటిస్తే ఇండియాలో మోదీ విజయం సాధించడానికి పాకిస్థాన్ను బెదిరించానని సూచించడం ప్రకటనలు విరుద్ధంగా ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మండల కేంద్రంలో అంజనా దేవిగార్డెన్లో సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభ కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభులింగం అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కూర్ పేరుతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అమిత్ నాయకత్వంలోని బలగాలు పెద్ద ఎత్తున మావోయిస్టులను ఎన్ కౌంటర్లు చేస్తున్నారని పేర్కొన్నారు. 2026 మార్చి వరకు మావోయిస్టులు లేని భారతదేశాన్ని నిర్మిస్తామని అనడం బాధాకరమన్నారు. భారతదేశానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని కమ్యూనిస్టులు లేకపోతే ఉర్జువా వర్గాలు ప్రజల ఆస్తిని, ప్రాణాలను పూర్తిగా అరిస్తాయని తెలిపారు. కమ్యూనిస్టులు లేకపోతే భారతదేశానికే కాదు ప్రపంచానికే భవిష్యత్తు ఉండదని గుర్తు చేశారు. కమ్యూనిజాన్ని, మాజాన్ని అంతం చేయడం ఎవరి తరం కాదని వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ ఇప్పటికే దేశ ప్రజలకు ఉద్యమాల ద్వారా పోరాటాల ద్వారా దాని విలువ ఏమిటో తెలియజేస్తుందని కొనియాడారు. ఆగస్టు 20-22 మెడ్చల్లో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజల ఆర్థిక పరిస్థితులపై సమగ్రమైన చర్చలు జరుగుతాయని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు ఆ మహాసభ వేదిక కాబోతుందన్నారు. ఈ మహాసభలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహ్మా, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలు మాట్లాడుతూ బడుగుల పక్షాన నిరంతరం పోరాటం చేసే సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రజా పోరాటాలతోనే మార్పు సాధ్యమన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఎర్రజెండా ప్రజా సమస్యల్లో నిలుస్తుందని గుర్తు చేశారు. పార్టీ ఏర్పడి నేటికి వంద సంవత్సరాలు గడిచిందని పేర్కొన్నారు. దేశంలో అనేక ఉద్యమాలు చేసిందని సూచించారు. భవిష్యత్తులోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటం చేయడం తప్పదని పేర్కొన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్గావు, కె.రామస్వామి, నరసింహ, యాదయ్య, జంగయ్య, మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి కె.శ్రీనివాస్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దార రాంకీ, నిలమ్మ, పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోండి

- బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్




**హయత్ నగర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా లోని హయత్ నగర్ మండలం లోని, కుంట్లూర్ రోడ్డులో ఉన్న కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ యాజమాన్యం స్కూలు పిల్లలు ఆటలు ఆడుకోవాల్సిన ఆట స్థలము, వాళ్ళ స్వార్థానికి పరాకాష్టగా ఏకంగా హోటల్, చైనా బజార్‌కి ఏకంగా లీజుకి ఇచ్చి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్ అన్నారు. వాళ్ళ ఆట స్థలంలో హోటలు, చైనా బజార్ ఉండడం వలన అందులో చదువుకుంటున్న పిల్లలకు ఆడుకోవడానికి కనీసం ఎలాంటి గ్రౌండ్ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా డీఈఓ కి జూన్ తొమ్మిదో తారీఖున ప్రజావాణిలో కంప్లైంట్ చేసిన చర్య తీసుకోవట్లేదని వారు అన్నారు. హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాస్ ని వివరణ అడిగితే నాకేం తెలియదని బుకాయించడమే గాక, పిల్లలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే ప్రజా సంఘాల నాయకులను కూడా బెదిరిస్తున్నారు. వాళ్లకి నోటీసు ఇచ్చామని, వెంటనే తొలగిస్తామని చెప్తున్నారు కానీ తొలగిం చట్లేదు అని వారు అంటున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే, చదువుకునే స్కూల్ పిల్లలకు మానసిక, శారీరక ఆరోగ్యానికి వికాసానికి పనికి వచ్చే ఆటస్థలాన్ని కూడా వ్యాపారాల కోసం లీజుకు ఇచ్చిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ హయత్ నగర్ కి మామూలుగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, సదరు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ని వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఈ విషయంపై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని వారు హెచ్చరించారు.



TELANGANA B.C. SANKSHEMA SANGAM

To
The Collector/
The District Educational officer Rangareddy
Sub: please take action immediately

Respected sir

Krishnaveni Talent School in Hayatnagar village of Hayatnaga mandal is running the school as per their own whim, ignoring the government rules and regulations of the education department. They are currently running the school without any fire permits.. and without the minimum playground required for students to play. they are running a hotel and a Chinese bazaar, i.e. an Indian bazaar, on rent in the place indicated by the government to the education department officials as a playground. Therefore, we demand that the school be seized immediately.

PRAJAVANI SECTION
RANGA REDDY DIST
DATE

Arra sreehary gowd
State vice President
+919949956255

# ధర్మస్థల సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి

- పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ







**హయత్ నగర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** వనస్థలిపురం శ్రీనివాసపురం కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం వనస్థలిపురం ఏరియా కమిటీ ఆధ్వర్యంలోజరిగిన నిరసన కార్యక్రమంలో కర్ణాటకలోని ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ పరిసరాలలో అనేకమంది బాలికల, మహిళల హత్యలు ఖననాలు జరిగినట్టు ఆ శవాలను పూడ్చిన పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన తవ్వకాలలో వెలువడిన మానవ అవశేషాల ఆధారంగా నిజాలు నిగ్గు తీసి దోషులను కఠినంగా శిక్షించాలని పుణ్యక్షేత్రమైన ధర్మస్థల, నేత్రావతి నది పరిసరాలలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఆ ప్రాంతాన్ని మహిళలకు రక్షిత ప్రాంతంగా మార్చాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ,అడ్వకేట్ సాల్మన్, బాలచంద్ర, జగన్మోహన్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నియంత్రించడానికి ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని అనేక రూపాలలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, పాల్గొన్నారు.

# 100 కోట్ల వ్యయంతో దేవాలయ పునరాభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు

- రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా





కొడంగల్,ఆగష్టు 02(జనంసాక్షి): 100 కోట్ల వ్యయంతో దేవాలయ పునరాభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ తెలిపారు.శనివారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ధార్మిక సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ... కొడంగల్ వెంకటేశ్వర దేవాలయాన్ని ఆగమశాస్త్రం ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో తిరుపతి తరహాలో ఆగమ శాస్త్రం ప్రకారం దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, కోనేరు అభివృద్ధి, ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు తదితర పనులను చేపట్టి త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులతో కలిసి దేవాలయ పునరాభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్ల స్థలాలను కేటాయించిన లేఅవుట్ చేసిన ప్రాంతం, గోశాల, కోనేరును సందర్శించారు.పర్యటనలో భాగంగా వెంకటేశ్వర దేవాలయ సందర్శించుకున్న క్రమంలో వేద పండితులు ప్రిన్సిపల్ సెక్రెటరీ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా దేవాలయ నిర్మాణంతో పాటు వివిధ సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి వాస్తు శిల్పి సత్యనారాయణ మూర్తి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, దేవాలయ ఇ.ఓ.రాజెందర్ రెడ్డి లు పాల్గొన్నారు.



# స్నేహానికి కొత్త నిర్వచనం





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 02(జనంసాక్షి): ఇబ్రహీం పట్నం మండలంలోని ఎలిమినేడు గ్రామం.. సామాన్య జీవన సౌరభంతో సమాజ సేవలో మునిగిన ఇద్దరు అసామాన్య వ్యక్తుల స్నేహ గాథకు సాక్షి. బజారు భిక్షపతి, కొట్టంల ఆంజనేయులు బాల్యం నుంచి ఒకరికొకరు అండగా, ఆదర్శంగా నిలిచిన ఈ స్నేహితులు స్నేహానికి కొత్త నిర్వచనం రాసు_న్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా వీరి ఆదర్శ స్నేహం సమాజానికి ఒక స్ఫూర్తిదాయక సందేశం ఇస్తోంది. బాల్యంలో మొదలైన బంధం ఎలిమినేడు గ్రామంలోని ఇరుకు వీధుల్లో, పొలాల సీమల్లో ఆడుకుంటూ బెరుకు లేని బాల్యంలో భిక్షపతి, ఆంజనేయులు స్నేహం విత్తనం నాటారు. ఒకరి సంతోషంలో మరొకరు ఆనందించడం, ఒకరి కష్టంలో మరొకరు అండగా నిలవడం వీరి సహజ గుణం. “మా స్నేహం మాటల్లో చెప్పలేనిది. ఒకరి మనసు మరొకరికి అర్థమవుతుంది,” అని భిక్షపతి గుండెల్లో దాచుకున్న భావాన్ని వ్యక్తం చేస్తాడు.

**సమాజ సేవలో ఒకరికొకరు తోడు**

భిక్షపతి సంఘసేవకుడిగా గుర్తింపు పొందాడు. పేద పిల్లలకు విద్యా సామాగ్రి, బస్ పాసులు, విద్యార్థులకు పుస్తకాలు, గ్రామంలో ఆరోగ్య శిబి



రాలు, అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ ర్యాలీలు, మూఢనమ్మకాల అవగాహన కార్యక్రమాలు ఇలా అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాడు. ఈ కార్యక్రమాల్లో ఆంజనేయులు అతడి కుడి భుజంలా నిలుస్తాడు. “భిక్షపతి ఒక కార్యక్రమం చేపడితే, నేను దాన్ని గ్రామస్థులకు చేరవేయడంలో సహాయపడతాను. అతడి ఆలోచనలు నాకు స్ఫూర్తి,” అని ఆంజనేయులు చెబుతాడు. “ఆంజనేయులు ఒక ఆలోచన చెబితే, దాన్ని అమలు చేయడంలో నేను పూర్తిగా మునిగిపోతాను. అతడి సమాజం పట్ల ఉన్న బాధ్యత నాకు గర్వకారణం,” అని భిక్షపతి కొనియాడతాడు.

**స్నేహంసమాజానికి సందేశం**

ఈ ఇద్దరు స్నేహితులు కేవలం ఒకరికొకరు తోడుగా నిలవడంతో ఆగలేదు. వారి స్నేహం గ్రామంలోని యువతకు, సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచింది. “స్నేహం అంటే ఒకరి విజయంలో సంతోషించడం, ఒకరి వైఫల్యంలో అండగా నిలవడం అనేది చాటి చెప్తున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా, వీరిద్దరి బంధం సమాజంలో స్నేహం పట్ల కొత్త చైతన్యం తెస్తోంది. “స్నేహం అంటే స్వార్థం లేని సేవ. మేము ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, సమాజానికి మంచి చేయాలని కలలు కంటాం,” అని భిక్షపతి, ఆంజనేయులు ఒకే స్వరంతో చెబుతారు.

**ఆదర్శ స్నేహంఒక స్ఫూర్తి**

ఎలిమినేడు గ్రామంలో భిక్షపతి, ఆంజనేయులు స్నేహం ఒక సజీవ చిత్రం. ఒకరి కలలను మరొకరు సాకారం చేస్తూ, ఒకరి లక్ష్యాలకు మరొకరు బలం చేకూర్చుతూ, వారు సమాజ సేవలో మునిగిపోయారు. స్నేహితుల దినోత్సవం రోజున, వీరి బంధం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. స్నేహం అంటే కేవలం సంతోషాలు పంచుకోవడం కాదు, సమాజాన్ని మెరుగుపరిచే ఒక శక్తి అని వీరు నిరూపిస్తున్నారు.ఈ స్నేహితుల దినోత్సవం, భిక్షపతి, ఆంజనేయులు లాంటి స్నేహితుల కథలతో మరింత పరిమళిస్తుంది.

వారి ఆదర్శ స్నేహం, సమాజంలో సానుకూల మార్పులు తీసుకొచ్చే ఒక శక్తివంతమైన సందేశంగా మిగిలిపోతుంది.

# విధులకు హాజరుకాని అంగన్వాడి టీచర్

- అంగన్వాడి టీచర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి



దోమ ఆగస్ట్ 2(జనంసాక్షి): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో అంగన్వాడి టీచర్ తన ఇష్టానుసారంగా విధులను నిర్వహిస్తుంది. శనివారం ఉదయం నుండి అంగన్వాడి కేంద్రాన్ని తెరిచి ఉంచారు. కానీ అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాలేదు. పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాను ఇస్తానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు హాజరవుతున్నారు. గ్రామంలోని చిన్నారులకు గర్భిణీలకు ఇబ్బందిగా మారింది. విషయంపై గ్రామస్తులు మండల కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా తాను అంగన్వాడి కేంద్రాని కి వెళ్లి పరిశీలించారు. అక్కడ అంగన్వాడి టీచర్ విధులకు సరిగ్గా హాజరు కావడం లేదని తెలిసింది. కావున వెంటనే అధికారులు స్పందించి అంగన్వాడి టీచర్ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# స్వాతంత్ర దినోత్సవంతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలలో హై అలెర్ట్




రాజేంద్రనగర్, ఆగస్టు2 (జనంసాక్షి): ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో హై అలెర్ట్ నేపథ్యంలో శనివారం సాయంత్రం సిఐఎస్ఎఫ్, ఆర్ఎఎక్స్ఎ శంషాబాద్ ఆర్.జి ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టుపక్కల, గోడ వెలుపల ఉమ్మడి వాహన పెట్రోలింగ్ నిర్వహించారు. ఎయిర్పోర్టు పరిసర ప్రాంతాలలో వాహనాల పత్రాలను, వస్తువులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## శాంతి భద్రతల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు

రాజేంద్రనగర్,ఆగస్టు2 (జనంసాక్షి): శాంతి భద్రతల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్ జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 427/2025 క్రైమ్ నంబర్ 446/2025 కింద నమోదైన బాంబు బెదిరింపు కేసులలో నిందితుడైన రెనే జోషిల్డాన ఆర్‌జిఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కస్టడీ విచారణ పూర్తయిన తర్వాత, నిందితుడు రెనే జోషిల్డాను కోర్టు ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారమని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ ఆగస్టు 2 (జనంసాక్షి): ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో అన్ని వేళల్లోముందుంటామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కెపీ వివేకానంద అన్నారు. శనివారం ఆయన కార్యాలయానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించేందుకు అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇల్లు వంటి పలు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బస్తీల కాలనీల సంక్షేమ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.